# అనంతవిశ్వానికి రక్షకుడు (పాప విమోచకుడు)

ఏ భేధమును లేదు అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు. కారణము, నీతిమంతుడు లేడు ఒక్కడును లేడు. రోమా 3: 23,11.

అందుచేత,. సృష్టికర్తయగుదేవుడుసెలవిచ్చుచున్నదేమనగా, నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు నా తరువాత ఏ దేవుడు నుండడు నేను నేనే యెహోవాను నేను తప్ప వేరొక రక్షకుడు లేడు.

భూమిని కలుగజేసినవాడను నేనే దాని మీద నున్న నరులను నేనే సృజించితిని. నిన్ను సృష్టించి గర్భములో నిన్ను నిర్మించినవాడను కాబట్టి నేను నేనే నా చిత్తానుసారముగా నీ యతిక్రమములనుతుడిచివేయుటకు పాపము నుండి మరణము నుండి నిన్ను విమోచించుటకు నీ కొరకొక రక్షణ శృంగమును అనగా విమోచకుడను పంపుచున్నాను.

( మానవుడు దేవుని ఆజ్ఞను అతిక్రమించి పాపము చేసి మరణము పొందియున్నారు గనుక ఏ నరుడును నశించిపోకూడదని దేవుడైన యెహోవా,) నేను ఏర్పరచు నా నీతి సమీపముగా ఉన్నది. నేను కలుగజేయు రక్షణ బయలుదేరుచున్నది. ఇదిగో రక్షణ నీ యొద్దకు వచ్చుచున్నది. భూదిగంత నివాసులందరు మన దేవుని రక్షణ చూచెదరని యెహోవా సమాచారము ప్రకటింపజేసియున్నాడు. యెషయా 51:5, 52:10. అందుచేత మానవులు తమ్మును సృష్టించినవానివైపు చూడవలెనని వారి కన్నులు పరిశుద్ధ దేవుని లక్ష్యపెట్టవలెనని ఆయన వారి నిమిత్తము శూరుడైన రక్షకుని పంపును అతడు వారిని విమోచించును.

భూదిగంత నివాసులందరికి దేవుడు కలుగజేయు రక్షణ ఏమిటి?

పరిశుద్ధ దేవుడైన యెహోవా ఏర్పరచిన నీతి ఏమిటి?

యెహోవా బయలు పరచిన రక్షకుడు ఎవరు?

ఆయన ఎవరనగా,

నీ విమోచకుడు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడే. యెషయా 41:14.

రక్షణ అనునది దేవుని ఆలోచన, రక్షణ కార్యము దేవుని చేత ప్రారంభించబడినది. నిత్యత్వపు భూతకాలములో అనగా లోకము పుట్టకమునుపే దేవుని చేత నిర్ణయించబడి తన ప్రజలను తన కుమారునిలో స్వాస్థ్యముగా ఉండునట్లు మనలను ముందుగానే నిర్ణయించి ఏర్పరచి పిలుచుకొనెను.విమోచకుడును,రక్షకుడునైన పరిశుద్ధ దేవునిని ఎవరును, ఎప్పుడైనను చూచి యుండలేదు కారణము

ఎవరును సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు
అమరత్వము గలవాడైయున్నాడు. 1తిమోతి 6:16.

అందుచేత సమీపింపరాని తేజస్సులో ఉన్న దేవుడు తన మహిమను చూడలేని మానవుల కొరకు తన మహిమను వారి యొద్దకు తీసికొని వచ్చి వారిని తన మహిమా స్వారూప్యంలోనికి రూపాంతర పరచి నిత్యత్వములోనికి చేర్చుకొనవలెనని మన ద్వారా తన మహిమకు కీర్తి కలుగజేయవలెనని తన చిత్తప్రకారమైన సంకల్పమును బట్టి మానవులు తమ్మును సృష్టించిన వానివైపు చూచుటకు మన కొరకు ఒక రక్షకుని ఏర్పరచెను.పరిశుద్ధ దేవుడైన యెహోవా తన మహిమ యొక్క తేజస్సును,తత్వము యొక్క మూర్తిమంతమును ధరించిన తన కుమారుని తన ప్రణాళికలో ఒక భాగముగా తన స్వారూప్యంలో నిర్మించుకొని సర్వ మానవాళి రక్షణకై విమోచకునిగా తన పక్షముగా నియమించెను కాబట్టి

ఇశ్రాయేలు విమోచకుడైన పరిశుద్ధ దేవుడు తన ప్రతిబింబమైన కుమారుని కలుగజేసెను. ఏలయనగా, నీవు నా కుమారుడవు నేను నేడు నిన్ను కనియున్నాను అనెను. పరిశుద్ధదేవుడు ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆ కుమారుని ద్వారా ప్రపంచములను నిర్మించెను. హెబ్రీయులకు 1:1-5. కాబట్టి శరీర విషయములో పాప నియమమునకు దాసుడనైయున్నాను. మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవరు విడిపించును. మీరు పాపమునకు దాసులై యున్నప్పుడు అనగా శరీర సంబంధులమై యుండినప్పుడు మరణార్థమైన ఫలమును ఫలించుటకై పాపాచ్చేలు మన అవయవములలో కార్య సాధకములై యుండెను గనుక మీరు రక్షణ లేనివారుగా అనగా నీతివిషయమై నిర్బంధము లేని వారుగా వున్నారు. కాబట్టి మీ పాప క్రియల వలన మీకు కలిగిన ఫలము మరణము. అయితే నెరవేర్చబడవలెనని పాప పరిహారము నిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను

భూమి మీద నీ మార్గము తెలియబడునట్లును అన్యజనులందరిలో నీ రక్షణ తెలియబడునట్లు ఆయన దూరముగా నున్న జనములను పిలుచుటకు ధ్వజము నెత్తెను. కీర్తన 67:1. అనగా అనాది కాలము నుండి తన ప్రవక్తల ద్వారా రక్షణ సువార్త ప్రకటింప ప్రారంభించెను.

అదేమనగా, భూదిగంతముల నివాసులారా, నావైపు చూచి రక్షణ పొందుడి. దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు నా యెదుట సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణ ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది. కాబట్టి, దేవుని నామము పరిచయము లేని ప్రజలు ఆయన ఇచ్చు రక్షణ పొందుకోవాలని దేవుని చిత్తము. పరిశుద్ధ దేవుడునగు యెహోవా ఆయన కుమారుని గూర్చి సెలవిచ్చినదేమనగా,

భూదిగంతములవరకు నీవు నేను కలుగజేయు రక్షణకు సాధనమగుటకై

అన్యజనులకు వెలుగై యుండునట్లు నిన్ను *నియమించియున్నాను. యెషయా 49:6.* ఆ మర్మము ఏమనగా,

అన్యజనులు అనగా దేవుడైన యెహోవాను గూర్చిన సమాచారము ఎవరికి తెలియబడలేదో, దేవుని యొక్క మహిమ గల కార్యములను గూర్చి ఎవరికి వినబడలేదో వారు దేవుని రక్షణను చూడవలెనని వారికి సువార్త ప్రకటింపబడెను.

## సర్వమానవాళికి ఇదే రక్షణ సువార్త

**సృష్టికర్తయైన దేవుడు సర్వమానవాళిని ప్రేమించి తన కుమారుడైన క్రీస్తును ఈ మానవాళిని పాపము అనే శాపము నుండి వారిని రక్షించుటకు లోకమునకు పంపెను.**

కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను. గలతీయులకు 4: 4. . దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది. కొలస్సయులకు 2:9. గనుక క్రీస్తు మన పాపములకు శాంతికరమై యున్నాడు మన పాపములకు మాత్రమే కాదు సర్వ లోకమునకును శాంతికరమై యున్నాడు. కాబట్టి పాపములను తీసివేయుటకై క్రీస్తు శరీరధారిగా ప్రత్యక్షమయ్యెను

దేవుడు ప్రజలందరి అతిక్రమములు యేసుపై మోపెను. ఎందుకనగా ఆయన తన ప్రజల నిమిత్తము అపరాధ పరిహారార్థబలిగా అప్పగించెను ఇది నిబంధన విషయమై అనేకుల కొరకు చిందింపబడుచున్న నా రక్తము అని యేసు క్రీస్తు తెలియజేసెను. . మార్కు 14:24.

దేవుని కుమారుడైన క్రీస్తు బలియాగము ద్వారా సర్వమానవాళిని పాపము నుండి మరణము నుండి విమోచించుటకు ఆయనను (క్రీస్తును) నియమించెను. అందుచేత,

క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనుల కొరకు చనిపోయెను. రోమా 5: 6.

ముఖ్యమైన సత్యమేమనగా,

, దేవతలు దేవునికి ఈ విధముగా ప్రార్థించుచుండిరి. . నీవు మాకై భారమూనుము, దేవదూతలకై యజ్ఞము చేయుము. నీ యజ్ఞములో అనుక్షణము రక్షించువాడవై మాకు రక్షకుడవుకమ్ము. అవిదేయత వలన ఏర్పడిన దోషమును పరిహరింపబడుటకొరకు పరలోకసంబంధమైనవి దేవుని కోపాగ్ని నుండి రక్షింపబడుటకొరకు మా పక్షమున మా పాపములు పరిహరింపబడుటకొరకు మా పక్షమున యజ్ఞము చేయుటకు రక్షకుడు కావలెనని దేవదూతలు దేవుని యెదుట ప్రార్థించెను. అందుచేత, దేవుడు తన కుమారుని రక్షకునిగా మనుష్యులకొరకు మరియు దేవదూతలకొరకు ఏర్పరచెను.. నివాస స్థలమైన ప్రపంచమునకు శాంతిచే రాజయ్యెను.అతడే మనుష్యులను రక్షింపశక్తుడు. యజ్ఞము కోసము నిన్ను ఎట్లుకోరుచున్నామో భూమ్యాకాశములు కదిలినను నీవు భారమూనుము దేవదూతలకై యజ్ఞము చేయుము. అని దేవునికి ప్రార్థించుచుండిరి. అందుచేత, పరలోక సంబంధ మైనవి శ్రేష్ఠమైన బలులవలన శుద్ధిచేయబడ వలసియుండెను.

అందుచేత,

శాశ్వతముగా పాపము నుండి విమోచింపబడుటకు . దేవుడు తానే తన కుమారుని యజ్ఞపశువుగా ప్రజలందరి పాపముల నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకు అర్పించెను అయినను ప్రజలకు మాత్రము మొత్తబడినవానిగాను దేవునివలన బాధింపబడినవానిగాను శ్రమనొందినవానిగాను కనబడెను. కాని యేసు సర్వ మానవాళి పాపక్రియలనుబట్టి ఆయన తన శరీరమందు గాయపరచబడుటకు తనను తాను అప్పగించుకొనెను.మన దోషములను ఆయన వీపుమీద యేసుకొని నలుగగొట్టబడెను. మనము పొందవలసిన శిక్షను ఆయన విధించుకొనెను. మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచ బడెను మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగు చున్నది. యెషయా 53:1-5.

దేవుడు ప్రజలందరి అతిక్రమములు యేసుపై మోపెను. ఎందుకనగా ఆయన తన ప్రజల నిమిత్తము అపరాధ పరిహారార్థబలిగా అప్పగించెను. ఎందుకంటే, ఆయనలో పాపము లేదు. ఆయనలో దోషము లేదు. ఆయన ఏ నేరము చేయలేదు. ఆయనలో కపటము లేదు. అయినప్పటకి ప్రజలందరి అతిక్రమములు మోయుటకు అన్యాయపు తీర్పునొందినవాడుగా తీర్చబడెను. అయితే క్రీస్తు ప్రధానయాజకుడుగా వచ్చి, తానే నిత్యమైన విమోచన సంపాదించి, హస్తకృతము కానిది, అనగా ఈ సృష్టి సంబంధము కానిదియు, మరి ఘనమైనదియు . మేకలయొక్కయు కోడెలయొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధస్థలములో ప్రవేశించెను.

**నతాశియ ప్రతిమా అసిత్యాసియా నామా హస్త :** దేవుడు రూపరహితుడు. ఆయన నామము పరిశుద్ధమైనది.

దేవుడు ఆత్మగనుక ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెననెను. యోహాను 4:24. 3

**పవిత్ర దేవాయ (పరిశుద్ధ దేవుడు :)యెహోవా పరిశుద్ధ దేవుడు:** యెహోవా పరిశుద్ధ దేవుడు,

రోషముగల దేవుడు, యెహోషువా 24:19. **అగ్నిష్వరాయ (దహించు అగ్నియైన దేవుడు):**

ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియైయున్నాడు. హెబ్రీయులకు 12:29

(అందుచేత దేవుడు తన కుమారునిద్వారా) **సర్వమును ఆయనయందు సృజింపబడెను.:-** . ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయనద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను. **కొలస్సి1:16.** (అతడే దేవదూతలను, మనుష్యులను రక్షింపశక్తుడు.) యేసు క్రీస్తే పరలోకసంభంధమైనవాటిని భూలోకసంభంధమైనవాటిని శుద్ధీకరించును. అనగా దేవదూతలకు క్షమాపణ,రక్షణ. మనుష్యులకు మరణము, పాపము, శాపము నుండి విమోచన) ఆయనద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను పరలోక మందున్నవైనను, వాటినన్నిటిని ఆయనద్వారా తనతో సమాధానపరచుకొన వలెననియు తండ్రి అభీష్టమాయెను. **కొలస్సి1:20.** పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని,భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడుఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామ మునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను. ఫిలిప్పి2;9,10 అందుచేత దేవుడు యేసుక్రీస్తు ప్రభుని రక్షకునిగా ఏర్పరచెను

దేవదూతలకై యజ్ఞము చేయుము. అని ప్రార్థించుటవలన ఆయన యజ్ఞపశువుగా మారి అందరి నిమిత్తము యజ్ఞము చేసి తన రక్తముతో, యిప్పుడు మనకొరకు దేవుని సముఖమందు కనబడుటకు పరలొ కమందే ప్రవేశించెను. , (, తానే నిత్యమైన విమోచన సంపాదించి తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధస్థలములో ప్రవేశించి ఆయన క్రొత్తనిబంధనకు మధ్యవర్తియైనాడు..) మరణశాసనమెక్కడ ఉండునో అక్కడ మరణశాసనము వ్రాసినవాని మరణము అవశ్యము. ఆ శాసనమును వ్రాసినవాడు మరణము పొందితేనే అదిచెల్లును; అది వ్రాసినవాడు జీవించుచుండగా అది ఎప్పుడైనను చెల్లునా? ఇందుచేత మొదటి నిబంధనకూడ రక్తములేకుండ ప్రతిష్ఠింపబడలేదు. **అందుచేత, మరణశాసనము వ్రాసిన దేవుడే మరణము పొందుటకు మనుష్యకుమారునిగా జన్మించి యుక్త కాలమున మనుష్యులందరి కొరకు ప్రాణార్పణముగా పోయబడుటవలన** (మరణశాసనము వ్రాసిన దేవుడే మరణము పొందియుండెను గనుక తానే నిత్యమైన విమోచన సంపాదించి జీవమును అనగా పునరుత్థాన శక్తిని అనుగ్రహించెను.)

## క్రీస్తు బల్యర్పణము

**వేదములో మరుగుకాబడిన – యజ్ఞ పశువు:-** పరిశుద్ధ గ్రంథములో లిఖించబడిన **యజ్ఞపశువు:-**

అంతేకాదు, ప్రధానయాజకుడు ప్రతి సంవత్సరము తనదికాని రక్తము తీసికొని పరిశుద్ధస్థలములోనికి ప్రవేశించినట్లు, ఆయన అనేక పర్యాయములు తన్నుతాను అర్పించుకొనుటకు ప్రవేశింపలేదు.. అట్లయినయెడల జగత్తుపునాది వేయబడినది మొదలుకొని ఆయన అనేక పర్యాయములు శ్రమపడవలసివచ్చును. అయితే ఆయన యుగముల సమాప్తియందు తన్నుతానే బలిగా అర్పించుకొనుటవలన పాపనివారణ చేయుటకై యొక్కసారే ప్రత్యక్షపరచబడెను.

మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును.
(నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు; ఏల యనగా నేలనుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పబడిన ప్రకారము నేటికి మనుష్యుడు మరణిస్తున్నాడు మంటిలో కలసిపోతువున్నాడు.. )

## క్రీస్తు దేవుని కుమారుడు అనుటకు ప్రవచనాల నెరవేర్పు

### 1.ఏయప విత్రత ఏమచ్చలేని –ఏ పాప మెరుగని దైవనరుడు – క్రీస్తు (యజ్ఞ పశువు):-

**యేసుక్రీస్తు యజ్ఞ పశువు:-** ఎందుకనగా పాపపరిహారార్ధబలిగా అర్పించబడు పశువు మొదటగా ఏ అపవిత్రత ఏ మచ్చలేనిదిగా ఉండవలెను.
యేసుక్రీస్తు కూడా ఏ అపవిత్రత ఏ మచ్చలేనటువంటి నిర్ధోషమైన వ్యక్తి ఎందుకనగా ఆయన దేవుని కుమారుడైయుండియు తాను పొందినశ్రమలవలన విధేయతను కలిగియుండి సంపూర్ణసిద్ధి పొందెను. ఆయనలో జన్మ పాపము లేదు. ఆయన దేవుని మహిమయొక్క తేజస్సును ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునైయున్నాడు. కాబట్టి ఏ పాపమెరుగని దైవనరుడు క్రీస్తు కాబట్టి నిర్ధోషమైన యాగపశువుగా క్రీస్తునందు నెరవేరెను.

### 1.బ్రహ్మ పుత్రాయ =సృష్టికర్త కుమారుడు  దైవనరుడు

దేవుడు తన అద్వితీయ కుమారుని అనుగ్రహించెను. . దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. యోహాను 3: 16.

### 2.కన్ని సుతాయ = కన్య గర్భమున జన్మించెను

ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును.  ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను.మత్తయి1:22.

**3.ఉమాత్యాయ = (పరిశుద్ధాత్మద్వారా జన్మించిన):-** దూత; పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును. లూకా 1:35

### 4.మహాదేవాయ = (దేవాది దేవుడు) సర్వాధికారియైన దేవుడై నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు

:- పితరులు వీరివారు; శరీరమునుబట్టి క్రీస్తువీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరముస్తోత్రార్హుడై యున్నాడు. ఆమేన్.
రోమా 9:5. . ప్రభువైన ఇశ్రాయేలు దేవుడు స్తుతింపబడునుగాక ఆయన తన ప్రజలకు దర్శనమిచ్చి, వారికి విమోచన కలుగజేసెను .తన సేవకుడైన దావీదు వంశమునందు మనకొరకు రక్షణశృంగమును, అనగా మన శత్రువులనుండియు మనలను ద్వేషించు వారందరి చేతినుండియు తప్పించి రక్షణ కలుగజేసెను.

### 5.సర్వలోకాధిపాయ (సర్వలోకమునకు అధిపతియైన దేవుడు) సర్వమును ఆయనయందు

**సృజింపబడను.:-** . ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయనద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను. కొలస్సి1:16.

**6.అభిషక్త దేవాయ (అభిషక్తుడైన దేవుడు) యేసును పరిశుద్ధాత్మతోను, శక్తితోను అభిషేకించెను.:-** అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెనను నదియే. అపో.కా10:38. యేసుక్రీస్తు సెలవిచ్చినదేమనగా, ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది దీనులకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకును చెరలోనున్నవారికి విడుదలను బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకును నన్ను పంపెను.

**7.నీతి దేవాయ (నీతి దేవుడు) నీ రాజదండము న్యాయార్థమైన దండము :-** దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచును నీ రాజదండము న్యాయార్థమైన దండము. కీర్తనలు45:6. తన కుమారుని (యేసుక్రీస్తు) గూర్చియైతే. దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది;నీ రాజదండము న్యాయార్థమయినది.

**8.శిబిలిష్టాయ (మనుష్య శరీరములో వెలువడిన) ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను:-** ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను.ఆత్మవిషయమున నీతిపరుడని తీర్పునొందెను దేవదూతలకు కనబడెను రక్షకుడని జనములలో ప్రకటింపబడెను లోకమందు నమ్మబడెను ఆరోహణుడై తేజోమయుడయ్యెను.1తిమోతి 3:16.

2.మేక కాళ్ళలో రక్తము కారగ – మేకు కొట్టవలెనన్నట్టు

కాళ్ళు చేతులలో మేకులు కొట్టిరి – క్రీస్తు నందు నెర వేర్చబడెను

రెండవదిగా మేకను బలి యిచ్చుటకు తెచ్చినప్పుడు దాని కాళ్ళకు మేకు కొట్టుదురు. అప్పుడు వాటి కాళ్ళలో నుండి రక్తము కారును, యేసుక్రీస్తునకు కూడా కాళ్ళు చేతులలో మేకులు కొట్టగా రక్తము కారెను. ఇది కూడా క్రీస్తునందు నెరవేరెను._ రక్తమును గూర్చి క్రీస్తు ఇలా అంటూ ఉన్నాడు ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తమ అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము.

బలియాగ సమయములో ప్రజాపతి బలిపీఠమునకు కట్టబడి, కాళ్ళకు చేతులకు మేకులు కొట్టబడి, చంపబడి, మూడవ రోజున తిరిగి లేచును. ఇవ్విధముగా మనుష్యులకొరకు బల్యర్పణము అయినటువంటి పరిశుద్ధుడు (యేసు క్రీస్తు తప్ప) ఒక్కడైనను చరిత్రలలో లేరు.

3.ఆ మేక తలకు బలుసు కంపను – అదిమి చుట్టవలె నన్నట్లు

అలనాడు ముండ్ల మకుటము –పెట్టిరి క్రీస్తు నందు నెరవేర్చబడెను

మూడవదిగా మేక తలకు బలుసు కంపను అదిమి చుట్టవలెను.. ముండ్ల కిరీట మును అల్లి ఆయన తలకు పెట్టిరి, మత్తయి. 27:29. యేసునకు కూడా సైనికులు ముండ్లకంచతో కిరీటమును అల్లి ఆయన తలమీద పెట్టిరి. అందునబట్టి ఆయన శిరస్సు నుండ ధారాళముగా రక్తము కారెను. ఈ రీతిగా క్రీస్తునందు నెరవేరెను.

4.యూపస్తంభమున మేక పిల్లను – మోపి కట్టవలెనన్నట్లు యేసు క్రీస్తును సిలువ వేసిరి.

వృక్షశూల అరుదాయ (శూలము వంటి మ్రానుమీద బలియైన దేవుడు)

మనుష్యకుమారుడు సిలువ వేయబడుటకై అప్పగింపబడుననియు మత్తయి26-2. నాల్గవదిగా మేకను యావస్థంభమున మేకను మోపి కట్టవలెను. యేసు క్రీస్తును కూడా సిలువపై కాళ్ళు చేతులలో మేకులుకొట్టి కపాల మనబడిన స్థలములో ఆయనను సిలువపై ప్రేలాడదీసిరి. ఆయన వాని యెముకలన్నిటిని కాపాడును వాటిలో ఒక్కటియైనను విరిగిపోదు. కీర్తన 34:20 అను దేవుని మాట ప్రకారము క్రీస్తు సిలువయందే మరణించెను. అతని యెముకలలో ఒకటైనను విరువబడదు అను లేఖనము నెరవేరునట్లు ఇవి జరిగెను. ఈ రీతిగా ప్రభువు తన ప్రజల నిమిత్తము సిలువ వేయబడెను.

## 5.పైన కప్పిన మేక కచ్చడం పంచుకొన వలెనన్నట్లు ప్రభుక్రీస్తు వస్త్రములు సైనికులు పంచుకొనిరి

అయిదవదిగా మేకకు కప్పిన మేక కచ్చడంను పంచుకొనవలసియుండగా వారు పంచుకొనిరి. సైనికులు యేసును సిలువవేసిన తరువాత ఆయన వస్త్ర ములు తీసికొని, యొక్కొక్క సైనికునికి ఒక్కొక భాగము వచ్చునట్లు వాటిని నాలుగు భాగములు చేసిరి. ఆయన అంగీనికూడ తీసికొని, ఆ అంగీ కుట్టులేక పైనుండి యావత్తు నేయబడినది గనుక24. వారు దానిని చింపక అది ఎవనికి వచ్చునో అని దానికోసరము చీట్లు వేయుదమని యొకరితో ఒకరు చెప్పుకొనిరి. వారు నా వస్త్రములను తమలో పంచుకొని నా అంగీ కోసరము చీట్లు వేసిరి అను లేఖనము నెరవేరునట్లు ఇది జరిగెను;ఇందుకే సైనికులు ఈలాగు చేసిరి. యోహాను 19:23,24 ఇందుకే సైనికులు ఈరీతిగా జరిగించరి. ఈ మేకకు జరిగించినరీతిగా క్రీస్తనందు నెరవేరెను.

## 6.సొమ్మసిల్లిన మేకపిల్లకు – సోమరస మిచ్చినట్లు

## చేదును కలిపిన చిరక నిచ్చిరి – క్రీస్తు నందు నెరవేర్చబడెను

ఆరవదిగా సొమ్మసిల్లగా మేకపిల్లకు సోమరసమిచ్చెదరు. యేసు సిలువలో ప్రేలాడి ఉండగా దాహమునకిమ్మనను. బోళము కలిపిన ద్రాక్షారసముతో నిండియున్న యొక పాత్రలో ఒక స్పంజి చిరకతో నింపి, హిస్సోపు పుడకకు తగిలించి ఆయన నోటికి అందించిరి. గాని ఆయన దానిని రుచి చూచి త్రాగనొల్లకపోయెను. వారు నాకు చేదును ఆహారముగా ఇచ్చిరి అను వాక్యము క్రీస్తునందు నెరవేరెను.

## 7.వధానంతరం మేక – ప్రాణ ప్రతిష్ఠ చేయవలెనన్నట్లు - యేసు క్రీస్తు తిరిగి లేచెను (పునరుత్థానుడయ్యెను.)

**మృత్యుంజయాయ (మరణము జయించిన దేవుడు)** తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు మత్తయి 28-6.

ఏడవదిగా వధానంతరము మేకకు ప్రాణ ప్రతిష్ఠ చేయవలెను.. మనుష్య కుమారుడు పాపిష్టులైన మనుష్యుల చేతికి అప్పగింపబడి, సిలువవేయబడి, మూడవదినమందు లేచును అని యేసు తన శిష్యులతో చెప్పెను. ఆ రీతిగా యేసు మనుష్యుల చేతికి అప్పగింపబడి సిలువవేయబడి సమాధి చేయబడెను. యేసు సర్వమానవాళని రక్షించుటకు గాను నా ప్రాణమను అర్పిస్తున్నాను. నా ప్రాణమును అర్పించుటకును నాకు అధికారము గలదు. దానిని తిరిగి తీసుకొనుటకు నాకు అధికారముకలదు. నా తండ్రి వలన ఈ ఆజ్ఞ పొందితిననెను.

ఆరీతిగా సమాధిలో పెట్టబడిన యేసు మూడవదినమున లేచెను. నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు నీ పరిశుద్ధుని కుళ్లుపట్టనియ్యవు.అపో.కా 2:27, అను వాగ్ధానము ప్రకారము సమాధినుండి లేచెను.

## 8.పూజ్యమైన ఈ మేక – మాంసమును భుజియింపవలెనన్నట్లుప్రభురాత్రి – భోజన సంస్కారము క్రీస్తు రక్తమును జ్ఞాపకముచేసికొనుటకై క్రీస్తు ద్వారా ఏర్పాటు చేయబడెను.

ఎనిమిదవదిగా పూజ్యమైన ఈ మేక మాంసమును భుజియించవలెను. ఆ రీతిగా ప్రభువైన యేసు తాను అప్పగింప బడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞ తాస్తుతులు చెల్లించి దాని నాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి మీరు తీసికొని తినుడి, యిది మీకొరకైన నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నారక్తము. అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధనరక్తము నా తండ్రి రాజ్యములో మీతోకూడ నేను ఈ ద్రాక్షారసము క్రొత్తదిగా త్రాగు దినమువరకు, ఇకను దాని త్రాగనని మితో చెప్పుచున్నాననెను. యీ పాత్ర నా రక్తమువలననైన క్రొత్తనిబంధన; మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్లనన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగు నప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచు రించుదురు.

ఆ రీతిగా నేటికి ప్రభువు శరీరమును, రక్తమును జ్ఞాపకముచేసికొనుటకై రొట్టెను తిని పాత్రలోనిది త్రాగునప్పుడల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుచు ఆయన కార్యములను జరిగిస్తున్నాము. ఈరీతిగా యేసు ప్రజలందరి కొరకు బలియైన యాగపశువాయెను. , పరలోక సంబంధ మైనవి, భూలోక సంబంధ మైనవి ఈరీతిగా యేసు క్రీస్తు అను శ్రేష్ఠమైన బలి వలన శుద్ధిచేయబడి యుండెను. .

ప్రతివ్యక్తి ఇంద్రియాలకు వశుడై ప్రవర్తించి పాపపుణ్యాలను మూట కట్టుకుని వృద్ధాప్యం సంతరించి మరణాన్ని పొందుతాడు. మనిషి ఒక్కసారే పుడతాడు ఆత్మకు చావు లేదు ఒకవేళ ఎన్ని జన్మలెత్తిన మనిషి కర్మానుసారంగా గర్భవాసం చేసి మరొక జన్మను ఎత్తిన.ఇలా జీవన చక్రంలో నిరంతరం మానవుడు మోక్షప్రాప్తి చెందే వరకు ఒకవేళ పుడుతునే ఉన్న ఆ వ్యక్తి తన జీవితకాలములో పాపము చేయకుండా జీవించలేడు గనుక ఎప్పటికి వ్యక్తి పరిపూర్ణుడు కాలేడు కాబట్టి అతని జీవితంలో పాపవిమోచన జరుగటంలేదు అతని ఆత్మ నిత్యజీవము పొందటంలేదు అనగా మోక్షప్రాప్తి చెందటంలేదు కాబట్టి అతని ఆత్మకు విశ్రాంతి స్థలము లేకపోయింది. గనుక అతని ఆత్మ నిత్యజీవము పొందాలంటే యేసు క్రీస్తు రక్తము ప్రతి పాపమును తుడిచివేయును యేసు క్రీస్తు మనుష్యులందరి పాపములకొరకై మరణించాడు అని నమ్మి యేసు క్రీస్తుని నీ స్వంత రక్షకునిగా అంగీకరించి నీ పాపములు ఒప్పుకొని క్రీస్తు రక్తములో కడుగబడి మార్పుచెందిన యెడల నీ ఆత్మకు నిత్యజీవము యేసుక్రీస్తు ద్వారా ఇవ్వబడును అందుకే యేసుక్రీస్తు మనకొరకు పాపపరిహారార్ధ బలిగా అర్పించబడి తన ద్వారా మనలను పాపరహితులుగా తీర్చి తండ్రియైన దేవుని యెదుట నిర్దోషులుగా మనలను దేవునికి అప్పగించుచున్నాడు. ఆమేన్

క్రీస్తు కొరకు యోదులుగా శిక్షణ నిస్తు ఐక్యత తెచ్చి అందరి ప్రయోజనం కొరకు ప్రకటింపబడుచున్న రక్షణ సువార్త.

Written by, kiran kumari, ph:9293802410

Notifiable Efficient Warriors Solidarity (NEWS)

Email: [saviourofuniversetrinity@gmail.com](mailto:saviourofuniversetrinity@gmail.com)

Available in English & Hindi 